కులకచర్ల : ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల యువకులు

పరిగిలో కారుదే గెలుపు

ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 17 : పరిగి నియోజకవర్గంలో ఈసారి సైతం బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పూడూరు మండలం చీలాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు అచ్యుతారెడ్డి, పరిగి మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి శివ సిద్ధార్థ, ఆంజనేయులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి అపూర్వ ఆదరణ ఉందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని ప్రజలు ముక్త కంఠంతో నినదిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నజీరొద్దీన్, సమద్ పాల్గొన్నారు.

చౌడాపూర్‌లో..

కులకచర్ల : చౌడాపూర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు శుక్రవారం పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.

గులాబీ గూటికి కాంగ్రెస్ నాయకులు

మహ్మదాబాద్ : మండలంలోని మహ్మదాబాద్, నంచర్ల గ్రామాల నుంచి 50 మంది కాంగ్రెస్ పార్టీని వీడి గులాబీ గూటికి చేరుకున్నారు. శుక్రవారం పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. కార్యక్రమంలో నంచర్ల, మహ్మదాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సంతాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కేశంపేట, నవంబర్ 17 : తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. మండలంలోని సంతాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌యాదవ్, నర్సింహ, కృష్ణలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధించిందన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తున్నారన్నారు. తెలంగాణలో వృత్తి జీవనాధారంగా ప్రభుత్వ పథకాలు ఉండాలని భావించిన కేసీఆర్.. సబ్బండ వర్ణాలను అన్ని రంగాల్లో ఆదుకోవడానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ పథకాలను చూసి దేశం గర్విస్తున్నదని, అనేక రాష్ట్రాలు మన పథకాలను అధ్యయనం చేసి అమలు చేస్తున్నాయన్నారు. అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, యాదయ్య, సాజిద్, దుర్గం యాదయ్య, సజ్జు, చంద్రశేఖర్, వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122. NT-314452

★ Wanted Data Entry Operators/ Electricians at Tukkuguda. Salary: Rs.10,000/- to 18,000/- per month. Call: 8143977213. NT-320786

KIDNEY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580. NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పౌరసరఫరాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

కోస్గి, నవంబర్ 17 : కొడంగల్ నియోజకవర్గంతో పాటు కోస్గి మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని పౌరసరఫరాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం కోస్గి మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌నర్సింహులు ఆధ్వర్యంలో సంపల్లి, 9వ వార్డుకు చెందిన కాంగ్రెస్, బీజేపీ యువ నాయకులు, కార్యకర్తలు 100మంది మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోస్గి మున్సిపల్‌కు కొత్త అందాలు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిదే అన్నారు. మంత్రి కేటీఆర్ చొరవతో రూ.80కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయించారన్నారు. కార్యకర్తలందరూ బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దీన్, మున్సిపల్ అధ్యక్షుడు మ్యాకల రాజేశ్, కౌన్సిలర్లు జనార్దన్, మాస్టర్ శ్రీనివాస్, బాలేశ్, నాయకులు సాయిలు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలసల పర్వం

బీఆర్ఎస్‌లో నయా జోష్

- కాంగ్రెస్, బీజేపీలకు రాంరాం
- గులాబీ గూటికి చేరుతున్న నాయకులు
- కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కొప్పుల మహేశ్‌రెడ్డి, పంజుగుల రోహిత్‌రెడ్డి, అంజయ్యయాదవ్

ఆరుట్లలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ



ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఆరుట్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

- బీఆర్ఎస్‌లో చేరిన నేతలు
- కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 17: మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్‌కు ఆ పార్టీ నాయకులు భారీ షాక్ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం ఎలిమినేడులోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన, చేపట్టబోయే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అధిక సంఖ్యలో ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తూ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు మరోసారి ప్రగతికే పట్టం కట్టడానికి కంకణం కట్టుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్, నాయకులు సికిందర్‌రెడ్డి, శ్రీశైలం, జానీపాషా, పున్నం రాము, శేఖర్, లింగం, ఇందిర, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి మద్దతుగా బీఆర్ఎస్‌లోకి చేరికలు

తాండూరు, నవంబర్ 17: రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధికి మద్దతుగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్ మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా గులాబీ కండువా వేసుకొని బీఆర్ఎస్‌కు మద్దతు పలికారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరూ తన గెలుపునకు అనునిత్యం కృషి చేయాలని కోరారు. పార్టీని నమ్ముకున్న వారికి తప్పకుండా అన్ని విధాల మేలు జరుగుతుందన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

బషీరాబాద్ : మండల పరిధిలోని ఎక్మాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. మండల ప్రజలు, యువకులు రోహిత్‌రెడ్డి వెంటే ఉన్నారని వెల్లడించారు.

తాండూరు : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఎక్మాయి గ్రామస్తులు

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై...

పెద్దేముల్ : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జయరాంతండా(ఇందూరు)లో నీలేష్ తోపాటు 20 మంది, ఒంటిమామిడి తండాలో మరో 20 మంది కాంగ్రెస్ పార్టీని వీడి ఆ ప్రాంత నాయకులు పూర్యానాయక్, రవినాయక్, మేఘనాథ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువాలను కప్పుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రవీణ్, ప్రకాశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాయలకు మోసపోయాం

యాలాల : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం తాండూరు గంజ్ అసోసియేషన్ హమాలీలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాధవరెడ్డి, నాయకులు శ్రీనివాస్ చారి, బంట్వారం సుధాకర్, ఎంపీటీసీ ప్రవీన్ పటేల్ పాల్గొన్నారు.